## తెలంగాణ ప్రభుత్వం
## దేవాదాయ ధర్మాదాయ శాఖ,
## దూపదీప నైవేద్య పథకమునకు దరఖాస్తుల ఆహ్వానము

**నోటిఫికేషన్ నెం.F3/16409/2024-1 , తేదీ: 01.05.2025**

దూపదీప నైవేద్య పథకమును తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో అర్హత కలిగిన దేవాలయాలకు వర్తింపచేయుటకు నిర్ణయించడమైనది. ఈ పథకం ద్వారా ఎన్నిక చేయబడిన ఆలయములకు నెలకు రూ.4,000/- ధూపదీప నైవేద్యము కొరకు మరియు రూ.6,000/- అర్చకుని గౌరవ భృతి క్రింద చెల్లించబడును.

దరఖాస్తు దారులు పూర్తి చేసిన దరఖాస్తులను, సంబంధిత పాత జిల్లా సహాయ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కార్యాలయమునకు మాత్రమే **తేది: 24.05.2025** లోగా పంపాలి.

గమనిక: దరఖాస్తుదారులు పూర్తి వివరముల కొరకు మరియు దరఖాస్తు ఫారము డౌన్లోడ్ చేసుకొనుటకు దేవాదాయ ధర్మదాయ శాఖ వెబ్-సైట్ www.endowments.ts.nic.in ను చూడగలరు.

సం/- ఎస్. వెంకట రావు
డైరెక్టర్

## తెలంగాణ ప్రభుత్వము
## దేవాదాయ ధర్మాదాయ శాఖ,
## దేవాలయ ధూపదీప నైవేధ్య పథకము

ధూపదీప నైవేధ్య పథకమును గ్రామీణ ప్రాంతాలలో అర్హత కలిగిన దేవాలయాలకు వర్తింపచేయుటకు నిర్ణయించడమైనది. ఈ పథకము ద్వారా ఎన్నిక చేయబడిన ఆలయములకు నెలకు రూ.4,000/- ధూపదీప నైవేద్యము కొరకు మరియు రూ.6,000/- అర్చకుని గౌరవ భృతి క్రింద చెల్లించబడును.

ప్రభుత్వము వారు జి.వో.యం.యస్.నెం.248, రెవెన్యూ (ఎండోమెంట్-1) శాఖ, తేదిః 08.11.2017 ద్వార జారి చేసిన ఈ క్రింది మార్గదర్శక సూత్రాలకు అనుగుణముగా ఉన్న దేవాలయముల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఆలయము ఖచ్చితముగా దేవాదాయ చట్టం, 30/1987 క్రింద ప్రచురించబడి లేదా రిజిష్టరు కాబడి ఉండవలెను.

2. ఆలయము కనీసం 15 సం॥ల క్రితం నిర్మించబడి ఉండవలెను మరియు ఆలయములలో అర్చకస్వామి ద్వార నిత్యపూజలు జరుగుచుండవలెను మరియు నిత్యం భక్తులు సందర్శించవలెను.

3. పురాతన దేవాలయాలకు ప్రాధాన్యత.

4. ఆలయము ఖచ్చితముగా గ్రామము/మున్సిపాలిటి పరిధిలో ఉండవలెను మరియు ఈ పథకము మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న ఆలయాలకు వర్తించదు.

5. ఆలయము ఎటువంటి ఆస్తులు మరియు ఏ ఇతర ఆదాయములు కలిగియుండరాదు.

అ. కాని 2 ½ ఎకరములు తరి లేక 5-00 ఎకరములు మెట్ట లోపు భూమి కలిగి ఉండి అట్టివాటి పై సంవత్సర ఆదాయము రూ.50,000/-లకు మించని ఆలయములను కూడ పరిగణలోకి తీసుకొనబడును.

ఆ ఈ పథకము సంవత్సరములో ఒక్కసారి లేదా రెండు సార్లు జాతరలు, పూజలు జరుగు గ్రామ దేవత ఆలయాలకు వర్తించదు.

6. ఈ పథకము గిరిజన గ్రామాలు/ ప్రాంతాలలో పూజరుల ద్వారా నిత్య పూజలు జరుగుచున్న ఆలయాలను కూడ పరిగణలోకి తీసుకొబడును. కాని అట్టి ఆలయము దేవాధాయ చట్టం 30/87 క్రింద ప్రచురించబడి లేదా రిజిష్టరు కాబడి ఉండవలెను.

ఆలయాలలో నిత్య పూజ విధులు నిర్వహించుచున్న అర్చకులు కాని, లేదా దేవాలయములో నిత్య పూజలు చేయుచున్న ఇతర వ్యక్తి గాని, అవసరమైన దృవీకరణలతో క్రింద చూపిన నమునా దరఖాస్తులో **తేదిః 24.05.2025** లోపు సంబందిత పాత జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమీషనరు వారి కార్యాలయములో మాత్రమే దరఖాస్తు చేసుకోనవచ్చును

దరఖాస్తులను, ప్రభుత్వముచే నియమించబడిన జిల్లా స్థాయి కమిటి పరిశీలించి, గ్రామాలు సందర్శించి ఆలయాలను తనిఖీ చేసిన పిదప ఎంపిక చేయుదురు. అర్హత కలిగిన దేవాలయాలకు మాత్రమే దరఖాస్తులు సమర్పించవలెను.

సం/- ఎస్. వెంకట రావు

డైరెక్టర్